క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



పాలకుర్తి టౌన్: యువతకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి నియోజవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తూ, సీఎం రేవంత్‌రెడ్డి నుంచి ఖచ్చితమైన హామీ తీసుకున్నందుకు ఎమ్మెల్యే యశ్విస్వినిరెడ్డిని సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మదాసు హరీష్, నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, ఎండీ మదార్, కమ్మగాని నాగన్న, గాదేపాక భాస్కర్, కమ్మగాని శ్రవణ్, గోనె మహేందర్‌రెడ్డి, కోలా వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



పాలకుర్తి: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బానోత్ యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సోమవారం మండల డీలర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల సాయం అందించారు. డీలర్లు బానోత్ చత్రు, బోనగిరి నారాయణ, వీరమల్ల జైహింద్, వీరమనేని రమేష్, నాసం మధుసూదన్, కొడిశాల బాబు, వీరమల్ల జైహింద్, రావుల భీమన్న, ఏలూరి యాకన్న తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



కృష్ణకాంత్ (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి కృష్ణకాంత్ (23) ప్రమాదవశాత్తు ఇంటిపై నుంచి కింద పడి తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన లక్ష్మణమూర్తి-కవిత దంపతుల కుమారుడు కృష్ణకాంత్ ఈ నెల 19న ఇంటి మూడో అంతస్తులోని బాత్రూమ్‌కు వెళ్లాడు. బయటకు వస్తుండగా కాలు జారి కింద పడిపోయాడు. దీంతో కృష్ణకాంత్ తలకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కాగా, బీటెక్ పూర్తి చేసిన మృతుడికి ఇటీవల ప్లేస్‌మెంట్ వచ్చింది. ఆగస్టు 1వ తేదీన ఉద్యోగంలో చేరాల్సిన కొడుకును మృత్యువు కబళించడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. యువకుడి మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సెల్‌ఫోన్ చోరీ.. స్వాధీనం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని సోమవారం సంతలో కూరగాయలు కొంటున్న వ్యక్తి నుంచి సెల్‌ఫోన్ చోరీచేసి పారిపోతున్న మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మేకల లింగారెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది రాజ్‌కుమార్, రవి ఉన్నారు.

పరామర్శ



కొడకండ్ల: మండలంలోని హక్యతండాకు చెందిన గుగులోత్ ఎర్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మృతుడి కుటుంబసభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఎర్రయ్య చిత్ర పటానికి నివాళులర్పించిన దయాకర్‌రావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ, అభిమన్‌గాంధీ, సోమరాములు, రాము, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి..

చిల్పూరు: ఫత్తేపూర్ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు గుగులోత్ మధు నాయక్ తండ్రి సుందర్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఊడుగుల రమేష్, ఎల్లయ్య, గంటె ఉపేందర్‌యాదవ్, వెలిశాల శ్రీనివాస్, కాడుగాయ రమేష్, కందుకూరి రజనీకర్, పిట్టల రమేష్, నగేష్ ఉన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

బచ్చన్నపేట: అర్హులందరికీ రేషన్ కార్డులు అందిచడం జరుగుతుందని తహసీల్దార్ రామానుజాచారి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన అందించారు. డీటీ శంకర్, ఎంఆర్‌ఐలు వంశీకృష్ణ, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడి హౌస్‌ఫుల్

- ఖిలాషాపూర్ పాఠశాలలో 44 నుంచి 185కు చేరిన విద్యార్థుల సంఖ్య
- పెరిగిన అడ్మిషన్లతో నిండిన బడి
- గ్రామస్తుల సహకారంతో తరగతి గదుల నిర్మాణం



ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాల



వరండాలో కొనసాగుతున్న తరగతి

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కళకళలాడుతోంది. హెచ్‌ఎం, ఉపాధ్యాయుల కృషి, పట్టుదలతో విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. దాతల సహకారంతో తరగతి గదులకు రంగులు కూడా వేయించారు. గత విద్యా సంవత్సరం పాఠశాలలో 44 మంది విద్యార్థులు ఉండేవారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లిన ఉపాధ్యాయులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. స్కూల్‌లో పిల్లలను చేర్పించడం వల్ల ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, వేల రూపాయల ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని వివరించారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 185కు పెరిగింది. ఇటీవల ఉపాధ్యాయులు బడి ముందు అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డు కూడా పెట్టారు. పరిమితి మించి విద్యార్థులు చేరడంతో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన ఆ పాఠశాలలో ఇప్పుడు కొత్త సమస్యలు మొదలయ్యాయి. సరిపడా తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు వరండాలో కూర్చొని చదువుకుంటున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో హెచ్‌ఎం ఆలేటి యాదవరెడ్డి ఇటీవల సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో పరిస్థితులు వివరించి విద్యార్థుల చదువుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి తరగతి గదులు మంజూరి కావడం ఆలస్యం కానున్న నేపథ్యంలో అదనపు గదులు అవసరమని వివరించారు. మా వంతుగా సహకరిస్తాం,, మీరు తోడ్పాటునందించాలని కోరారు.

చేయి చేయి కలిపారు..

తరగతి గదులు నాలుగు మాత్రమే ఉండటంతో ఆ గదులు సరిపోక వరండాల్లో, ఉపాధ్యాయుల కార్యాలయంలో కూడా విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. సమస్య హెచ్‌ఎం విన్నవించగా విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, పలువురు చేయి చేయి కలిపి రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మహేశ్వరి గ్రామైక్య సంఘం, నవభారతి మండల సమాఖ్య, ఓరుగల్లు మహిళా సమాఖ్య, కొందరు ఆర్థిక సాయమందించగా, ఇంకొందరు నిర్మాణ పనుల్లో భాగస్వాములై శ్రమదానం చేశారు. పలువురు వెల్డింగ్, ఇతరత్రా పనుల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికే 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. కాగా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం పాఠశాలకు తరగతి గదులు, సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నిర్మాణంలో ఉన్న తరగతి గదులు

నమ్మకంతో ప్రవేశాలు పెరిగాయి



మాపై నమ్మకంతో విద్యార్థులను చేర్పించారు. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. విద్యార్థులకు బంగారు భవిష్యత్ కల్పించాలనేది మా సంకల్పం. సర్కార్ బడిలో ప్రత్యేకతలు, బోధన వివరాలను బడిబాట ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించగా విద్యార్థుల సంఖ్య 185 చేరింది. తరగతి గదుల కొరత తీవ్రంగా ఉండటంతో సమస్య అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాల సహకారంతో రూ 2.50 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణం జరుగుతోంది.

\- ఆలేటి యాదవరెడ్డి, హెచ్‌ఎం

సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు



లైటింగ్ మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

దేవరుప్పుల: మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి విస్తరణ రోడ్డు పనులు ముగిశాక వేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభంలోనే హంసపాదుగా మారింది. మాజీ మంత్రి దయాకర్‌రావు మొదలుకుని ప్రస్తుత ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వరకూ ఈ విషయాన్ని తీసుకెళ్లినా పట్టించుకున్న పాపానపోలేదు. దీంతో ఈ విషయంపై పలుమార్లు సాక్షి దినపత్రికలో సమస్య తీవ్రతను ఎత్తిచూపడంతోపాటు ప్రస్తుత పాలకుల ఒత్తిడి మేరకు దిగొచ్చిన కాంట్రాక్టర్లు లైట్లు వెలుగకపోవడంపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు రోజులుగా భూమిలో వేసిన వైరింగ్‌ను పరిశీలించి మొక్కలు నాటేందుకు తీసిన గోతుల వల్లే సెంట్రల్ లైటింగ్ వెలుగడం లేదని గుర్తించారు. సుమారు కిలోమీటర్ మేర భూమిలో వేసిన వైరును పరిశీలించి వైరింగ్ తెగిపోయిన చోట ప్రత్యేక కేబుల్ వేశారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

దేవరుప్పుల: రేషన్ డీలర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి సోమవారం మండల కేంద్రంలో స్థానిక రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు తమకు పెంచుతామన్న రేషన్ డీలర్లకు కమీషన్‌తోపాటు గౌరవ వేతనం అమలు అయ్యేలా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల ప్రతినిధులు మాశెట్టి నరేష్, అన్నారపు యాదగిరి, సోమశేఖర్, సూరయ్య, కృష్ణమూర్తి, గడ్డం సుజాత సత్తిరెడ్డి, రాములు ఉన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

నర్మెట: మండలానికి నూతన మంజూరైన రేషన్ కార్డులను తహసీల్దార్ ఎండీ మొహసిన్ ముజ్తాబ, డీటీ కురికాల వేణు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడుతలో వచ్చిన కొత్తవి 527, సవరణలు చేసినవి 861 ఆయాగ్రామాలలో డీలర్ల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సింగారం సాయి బాబ, జూనియర్ అసిస్టెంట్లు సాయి వెంకటేష్, బాలకృష్ణ, వీఆర్‌ఏలు మామిడాల రాజు, ఎలబోయిన ఐలయ్య డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ శివారులోని బైరవ గుట్ట(తలకాయల గుట్ట)పై ఉన్న కాకతీయుల కాలం నాటి శ్రీవైద్యనాథ స్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహకుడు, శివ భక్తుడు భూనేటి కిషన్ రెడ్డి సోమవారం శివభక్తులతో కలిసిప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. గతంలో తెలంగాణ ఉద్యమ, కరోనా, 2023లో భారీవరదల సమయంలో ప్రజలను కాపాడాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతుండగా సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని మూడు రోజుల క్రితం ఆలయంలో స్వామివారికి పూజలు చేపట్టినట్లు తెలిపారు. స్వామివారి దయతో రెండురోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, ఎంతో మహిమ ఉన్న వైద్యనాథ స్వామి దేవాలయ పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు రైతులు సహకరించాలి

దేవరుప్పుల: ఈ ఏడాది జనవరి 1వ తేదీలోపు వ్యవసాయ భూమి పట్టదారు పుస్తకం పొందిన రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఈఓ సూదగాని సాగర్ కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు త్వరలో ఖాతాల్లో జమ అయ్యే పీఎం కిసాన్ డబ్బులు నిలిపివేస్తారన్నారు. దేవరుప్పుల క్లస్టర్ పరిధి రైతులు రైతు వేదిక వద్దకు తమ ఆధార్‌తోపాటు లింకు ఉన్న ఫోన్‌తో వస్తే ఓటీపీ పద్ధతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. వయోభారం తదితర సమస్యలు ఉన్న రైతులు ఈ సెల్ 8977769198, 9912199135 నంబర్లకు ఫోన్ చేసినా ఓటీపీ పద్ధతిన ప్రక్రియ పూర్తయ్యేందుకు సహకరిస్తామని అన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

నర్మెట: మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో 6వ తరగతిలో 15, ఎంపీహెచ్‌డబ్ల్యూ (వృత్తి విద్యాకోర్సు)లో 8 ఖాళీలు ఉన్నాయని ఎస్‌ఓ బైరోజు రజిత సోమవారం తెలిపారు. ఆసక్తిగల బాలికలు స్పాట్ అడ్మిషన్‌కోసం నేరుగా పాఠశాలలో హాజరు కావాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 99494 12546 సంప్రదించాలని ఆమె కోరారు.

కేజీబీవీలో..

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ తరగతుల ప్రవేశానికి సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి జి.హేమలత తెలిపారు. సోమవారం ఆమె విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఇంటర్ ఎంఎల్‌టీ కోర్సులో 20 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9666930586 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

నమిలిగొండలో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ శివారులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్‌మీడియట్‌లో ప్రవేశం పొందగోరు విద్యార్థులకు ఈనెల 22న(మంగళవారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు స్పెషల్‌ఆఫీసర్ జి.రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ మీడియం సీఈసీ కోర్సులో సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 22న స్థానిక కేజీబీవీ కళాశాలకు తమ సర్టిఫికెట్లతో వచ్చి అడ్మిషన్లు పొందాలని ఆమె సూచించారు. పూర్తి వివరాల కోసం 7680941711 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

'భూకబ్జా ఆరోపణలు అవాస్తవం'

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశానని గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు వారాల రాజు తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కత్తుల కట్టయ్య అన్నారు. ఇప్పగూడెంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం తనపై రాజకీయ కక్ష్యతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ భూమిని కబ్జా చేశానని దుష్ప్రచారం చేస్తున్నాడని తెలిపారు. సదరు భూమిని యాభై ఏళ్లుగా సాగు చేస్తున్నామని, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండగా గ్రామంలో తనకున్న పేరును చెడగొట్టే లక్ష్యంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. సదరు భూమికి విషయమై ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

పాలకుర్తి: పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించబడుతాయని రైతు సంఘం నాయకులు అన్నారు. సోమవారం గూడూరు గ్రామంలో ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్న రైతు సంఘం మహా సభ కరపత్రాలను నాయకులు బెల్లి సంపత్, శ్రీలతలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి, గడ్డి సమ్మయ్య, గజ్జి శ్రీనివాస్, ఇంతల నాగిరెడ్డి, కొడగాని మల్లేశం, సోమ సత్యం, సోమ అశోక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుతోంది



అనుమతి పత్రం అందజేస్తున్న శివరాజ్

జనగామ రూరల్: పేదలకు సొంతింటి కల కాంగ్రెస్ హయాంలోనే నెరవేరుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 8వ వార్డులో లబ్ధిదారులు పిడుగు నవనీత, పజ్జూరి ఆంజనేయులుకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను శివరాజ్ అందజేశారు. కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, వంగల కళ్యాణి, వార్డు భూక్యా మదన్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రవి తదితరులు

బచ్చన్నపేట: ఎరుకల కులస్తులు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు కూరాకుల రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించే సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ వాల్ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సుభాష్, మంగయ్య, యాదగిరి, ఉప్పయ్య, వినయ్ ఉన్నారు.

కడవెండి రోడ్డు బురదమయం



బురదమయమైన కడవెండి-సీతారాంపురం రోడ్డు

దేవరుప్పుల: మండలంలోని కడవెండి-సీతారాంపురం గ్రామాల మధ్య కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో కనీస చర్యల లోపంతో ఆ రోడ్డు బురదమయంగా మారింది. చినుకు పడితే కల్వర్టు ప్రాంతం చిత్తడిగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల రోడ్డులో వాహనదారులకు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కల్వర్టు వద్ద బురదమయం కాకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

టిప్పర్ స్వాధీనం

రఘునాథపల్లి: మండలంలోని శివాజీనగర్‌లో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కిరణ్, రాజేష్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు శివాజీనగర్‌కు చేరుకోగా అదే గ్రామానికి చెందిన శివరాత్రి రాజు, శివరాత్రి శ్రీను ఎలాంటి అనుమతులు లేకుండా ఇప్పగూడెం నుంచి కంచనపల్లికి టిప్పర్ ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తుండగా పట్టుకున్నారు. టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మికుడు డేగల పరుశరాములు(59) అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసమల్ల కొమురయ్య సోమవారం సంఘం నాయకులతో కలిసి ఇబ్రహీంపూర్ చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య, కార్యదర్శి పోకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాసర్ల లక్ష్మయ్య, సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

తొర్రూరు రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పార్టీ సత్తా చాటాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అరిపిరాల, కర్కాల గ్రామాల ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలో కార్యకర్తల సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపడుతూ అవినీతి రహితపాలన అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాటోతు హమ్యానాయక్, సుంచు సంతోష్, జాటోతు నేహ్రూ నాయక్, చాపల బాపురెడ్డి, పింగిళి ఉషా, మేకల కుమార్, పెద్ది ప్రవీన్‌గౌడ్, డాక్టర్ సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం సాగేదెలా ?



గ్రేయిన్ మార్కెట్-చీటకోడూర్ వెళ్లే రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

జనగామ రూరల్: మండలంలోని గ్రేయిన్ మార్కెట్ నుంచి చీటకోడూర్ వెళ్లే దారి అధ్వానంగా మారింది. చిన్న వర్షానికే రోడ్డుపై నీరు నిలువడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చీటకోడూర్, చౌడారంతో పాటు చుట్టు పక్కల తండాలు, పట్టణ వాసులు మార్కెట్ వెళ్లే దారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుల తరబడి రోడ్డుపై వర్షం నీరు నీలువడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలువురు ద్విచక్రవాహనాలపై నుంచి పడి గాయాలపాలయ్యారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

పెద్దవంగర: మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తుందని అడిషనల్ డీఆర్‌డీఓ పుల్లూరి శ్రీనివాస్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబురాల్లో భాగంగా సోమవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో ఇంటింటికి ఇందిరమ్మ సంఘం బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పలు మహిళా సంఘాల నాయకులు ఇంటింటికి పూలతో వెళ్లి బొట్టు పెట్టి మహిళా సంఘాల్లో చేరాలని ఆహ్వానించారు. ఈ విజయోత్సవ వేడుకల్లో అదనపు డీఆర్‌డీఓ పాల్గొని మాట్లాడారు. కోటిమంది మహిళలను కోటీశ్వర్లను చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేట్టిందని తెలిపారు. 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల ఉన్న మహిళలు మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమణా చారి, సీసీలు సుజాత, సుధాకర్, నిత్యానంద, సోమేశ్వర, వీఓలు అనిత, యాకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.